www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 1, మే 2024 పేజీలు : 10

- బీజేపీ ,కాంగ్రెస్ రెండు వేరు కాదు ఒకటే పార్టీలు
- బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కిన పదేండ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చాలేదు
- భేటి పడావ్... భేటి బచావ్ ఎక్కడైన కనబడ్డదా ...అమృత్ కాల్ , అచ్చేదిన్ వచ్చిందా
- కరెంటు కోతలు ఎక్కువయ్యాయి, కేసీఆర్ ప్రభుత్వంలో ఒక రెప్పపాటు కూడా పోనీ కరెంటు ఇప్పుడు మాయమైపోయింది
- అరచేతిలో వైకుంఠం చూపెట్టి అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసింది
- పార్లమెంట్ ఎన్నికల్లో నామ మరియు కవిత ను గెలిపించి కాంగ్రెస్ కు చురకలు పెట్టాలి
- " అల్లాహ్ కె ఘర్ మే దేర్ హై... అంధేర్ నహీ..." అన్నట్లు గానే తెలంగాణ సాధించాం
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో తో జనసంద్రమైన కొత్తగూడెం సూపర్ బజార్ ప్రాంగణం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాగు పడాలంటే ఇక్కడ నామ నాగేశ్వరరావు , అక్కడ కవిత గెలవాలని , వీరిని గెలిపించి కాంగ్రెస్ కు చురకలు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం పట్టణ పోస్టాఫీస్ నుండి ప్రారంభమైన సూపర బజార్ 3వ పట్టణ పోలీస్ స్టేషన్ వరకు జరిగిన రోడ్ షో లో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ,పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తిలకం దిద్దారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో జరిగిన సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ అరచేతిలో వైకుంఠం చూపెట్టి అడ్డగోలు వాగ్దానాలు చేసి ప్రజలను కాంగ్రెస్ పార్టీ దారుణంగా మోసం చేసిందని , కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు కేవలం రూ.10వేలు ఇస్తానన్నారు ... కాంగ్రెస్ గెలిస్తే మేము రైతులకు రూ.15000 ఇస్తామని అన్నారు.

• భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం / అక్షరం న్యూస్





# రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చోటే భాయ్ ..

# నరేంద్ర మోదీ బడే భాయ్....

2లో..

## పువ్వాడ నాగేశ్వర్‌రావుతో

# కేసీఆర్ భేటీ..





ఖమ్మం/ తల్లాడ (అక్షరం న్యూస్): బస్సు యాత్ర లో భాగంగా ఖమ్మం నుంచి కొత్తగూడెం బయలుదేరిన కేసీఆర్, తోవలో సీపీఐ పార్టీ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వర్ రావు ని కలిసారు. ఖమ్మం లోని వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వక భేటీ అయ్యారు. పువ్వాడ దంపతుల ఆరోగ్య పరిస్థితి ఆరా తీసిన కేసీఆర్ వారి యోగక్షేమాలు తెలుసుకుని కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వర్ రావు కుమారుడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులున్నారు. భేటీ అనంతరం కేసీఆర్ కొత్తగూడెం బయలుదేరారు.

## జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు

# సర్వం సిద్ధం

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధమని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల పేర్కొన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ హాల్లో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాలపై విలేకరుల సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నిర్వహించారు.



- జిల్లాలో ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్
- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మోడల్ పోలింగ్ కేంద్రాఏర్పాటు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల

2లో..

# రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చోటే భాయ్ ..నరేంద్ర మోదీ బడే భాయ్....








(మొదటి పేజీ తరువాయి)

అందులో ఐదు వేల రూపాయలైనా రైతు బంధు వచ్చిందా అని అక్కడున్న ప్రజలను ప్రశ్నించారు. కల్యాణ లక్ష్మీ పథకం కింద కేసీఆర్ ప్రభుత్వం లక్ష రు ఇస్తామంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష రూపాయలతో పాటు తులం భాగరం ఇస్తానన్నారు ,ఇక్కడ ఎవరికైనా తులం బంగారం అందిందా అని జన సందోహన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రతి నెల రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చారు ఇక్కడ ఎవరికైనా వచ్చినయ అని అక్కడ ఉన్న మహిళలను ప్రశ్నించారు. కేసీఆర్ రైతులకు ఒక లక్ష రుణమాఫీ చేస్తా అంటే కాంగ్రెస్ పార్టీ వాళ్ళు మేము గెలవంగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని అన్నారని మరి ఇప్పుడు ఏమైంది కాంగ్రెస్ పాలనలో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ లకు చట్టబద్ధత చేస్తామని ఆనాడు అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏఒక్క హామీని అమలు చేయలేదని ,ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి 24గంటలు ఉచిత కరెంటు అందించిందని ,ఈరోజు కరెంటు కోతలు ఎక్కువయ్యాయని, కేసీఆర్ ప్రభుత్వం లో ఒక రెప్పపాటు కూడా పోనీ కరెంటు.. ఇప్పుడు మాయమైపోయిందని ఛలోక్తి విసిరారు. పినపాక లోని చిన్న గ్రామానికి మిషన్ భగీరథ కింద అక్కడికి కూడా నీళ్లు పంపించినమని ఈ రోజు ఇక్కడ మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయ అని ప్రజలను ప్రశ్నించారు. తెలంగాణ రాష్టంలోనే అతిఎక్కువగా భద్రాద్రి జిల్లాలో 1,55,000 వేల పోడు పట్టాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ,సింగరేణి కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో బోనస్ లు ఇచ్చామని ,ఈ ప్రభుత్వం సింగరేణిని ముంచే కార్యక్రమంలో ఉందని దుయ్యబట్టారు. ఎన్నో చేశామని ,ముస్లిం లకు గురుకుల పాఠశాలను జరేసిడెన్షియల్ కళాశాలలు ఇచ్చామని ,ఈరోజు రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చోటే భాయ్ ..ప్రధాని నరేంద్ర మోదీ బడే భాయ్ ఇద్దరు ఒకటే నని ,బీఆర్ ఎస్ ప్రభుత్వంలో సింగరేణి బొగ్గు పుష్కలంగా ఉన్నపుడు కూడా ఇదే నరేంద్రమోదీ ఆధాని కి లాభం చేసేందుకు ఆస్ట్రేలియా నుంచి బొగ్గును దిగుమతి చేసుకోవాలని వత్తిడి తెస్తే నేను ఒకటే చెప్పా మా దెగ్గర పుష్కలంగా బొగ్గు ఉంది మీ ఆస్ట్రేలియా బొగ్గు మకెందు అని ,ఒక్క టన్ను కూడా మేము కొనమని ఆనాడే తెగేసి చెప్పినా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లాలను తీసేస్తామని అంటున్నారని ,ఆనాడు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లాలను విభజించామని ,కొత్తగూడెం ను జిల్లా చేయడమే కాకుండా బ్రంమండమైన కలెక్టరేట్ కూడా కట్టుకున్నామని ,ఇవన్నీ తీసేస్తామని మాట్లాడుతూ తున్నారని దీని పై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కి పదేండ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చాలేదని ,భేటి పడావ్... భేటి బచావ్ ఎక్కడైన కనబడ్డదా ...అమృత్ కాల్ అచ్చేదిన్ వచ్చిందా అని ,ప్రపంచంలో రూపాయి విలువ పడిపోయిందని ,నరేంద్ర మోదీ అంత దరిద్ర పాలన మనం చూడలేదని ,దుర్మార్గపు పాలన సాగించారని ,మతాల మధ్య పంచాయతీ లేపి మనల్లో ఉద్వేగం రేపి ఓట్లు దండుకోవడమే తప్ప ఏ ఒక్క మంచి పని జరగలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ తెలంగాణ కు ఉన్న ఒక్క నది గోదావరి ని ఎత్తుకు పోయి తమిళ్ నాడు కు గాని కర్ణాటక కు ఇస్తానని మాట్లాడుతున్నడని ,మనకు ఉన్న ఒక్క నది గోదావరి అది పోతే మన బతుకు ఏమికావాలని ,దుమ్ముగూడెం నుంచి ఎత్తయిన ప్రాంతాలకు నీరు అందించేందుకు సీతా రామ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని మీరు కనులారా చూడాలన్నారు. విద్యావంతులు , ఉద్యోగులు ఆలోచన చేయాలని ఇది ఆషామాషీ సమస్య కాదని ఇది జీవన్మరణ సమస్య అని ,గోదావరి నీళ్లు ఎత్తు కెళ్తానని నరేంద్రమోదీ అంటే ఈనాటి ముఖ్యమంత్రి ఎందుకు నోరు మెధపట్లేదు అని దాని వెనకున్న మతలబు ఎందని ఆలోచన చేయాలన్నారు. నరేంద్రమోదీ తెలంగాణ లో ని రైతుల పొలాలకు కరెంటు మీటర్లు పెట్టాలని అంటే కేసీఆర్ తల తెగి పడ్డ కరెంటు మీటర్లు పెట్టమని తెగేసి చెప్పామని, చోటే భాయ్ బడే భాయ్ కాంగ్రెస్ మరియు బిజెపి కి ఓటు కచ్చితంగా మోటర్లకు మీటర్లు పెడతారని జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పొలాలకు మీటర్లు పెట్టొద్దు అంటే తెలంగాణ లో ఎన్ని ఎంపీ స్థానాల్లో బీఆర్ ఎస్ గెలవాలని అందులో మన నామ నాగేశ్వరరావు ,కవిత గెలవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఫ్రీ బస్సు అని పథకం పెడితే ఆటోరిక్షా వాళ్ళు రోడ్డున పడ్డారని ,వారి బతుకులు ఏమైనవని ,కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ,ఆటోరిక్షా కార్మికుల జీవితాలు బాగు పడాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలని ,గురుకులాల పరిస్థితి దారుణంగా ఉందని ,కలుషిత ఆహారం తిని భువనగిరి లో ఒక అమ్మాయి చనిపోయిందని ,పేద విద్యార్థులు అంటే కాంగ్రెస్ కు పట్టింపు లేదని వారికి పేదోళ్ళు అంటే అంత అలుసా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం ,ఆత్మగౌరవం నిలబడలంటే ,కేంద్రం నుంచి నిధులు రావాలంటే బీఆర్ఎస్ వల్లే అవుతుందని ,నిన్న ప్రధానమంత్రి తెలంగాణ కు వచ్చి ఇక్కడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నాడని అన్నాడని ,ఇదే నిజమైతే ఇద్దరు మిలాకత్ కాకా పోయి ఉంటే వెంటనే ఇడి ని దింపి విచారణ జరిపించాలని కోరారు. ఆ నాడు ప్రాణాలకు తెగించి తెలంగాణ ను తెచ్చి కులం లేకుండా మతం లేకుండా ఏ వివక్ష లేకుండా అన్ని కులాలకు ప్రజలను పొట్టలో పెట్టుకుని బ్రహ్మాండంగా పాలన సాగించామని , బీఆర్ఎస్ ప్రభుత్వం లో శాంతిభద్రతలు బ్రహ్మాండంగా ఉండేవని ఏనాడు హిందువుల మధ్య ముస్లిం ల మధ్య కొట్లాటలు గాని అలజడులు గాని జరగలేదని ,తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదరులకు సలాం చేసి చెబుతున్నా ...కాంగ్రెస్ బీజేపీ రెండు ఒకటేనని ,బీఆర్ఎస్ ను ఓడించేందుకు ఇద్దరు కలిసి పని చేస్తున్నారని ,గతంలో కొత్తగూడెం వచ్చినప్పుడు ఒకటి చెప్పా అల్లాహ్ కె ఘర్ మే థేర్ హై మగర్ అంధేర్ నహి హై అని ఆనాడే చెప్పానని ,చెపినట్టుగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ,అన్ని వర్గాలను సమాన హక్కులు కల్పించామని ,అందుకే బీఆర్ఎస్ ఎంపీ లైన నామ నాగేశ్వరరావు ,కవిత నాయక్ ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షో లో ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర ,మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ ,తాత మధు ,మాజీ ఎమ్మెల్యే లు వనమా వెంకటేశ్వరరావు ,రేగా కాంతారావు ,బాణోత్ హరిప్రియ ,మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ చివరి తేదీ, అనంతరం ఎన్నికల సంఘం ప్రకటించిన అభ్యర్థులు ఖమ్మం పార్లమెంటు పరిధిలో 35 మంది అభ్యర్థులు, మెహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని వివరించారు. జిల్లాలో 25-04-2024 వరకు మొత్తం ఓటర్లు 9,88,238 కి గాను పురుషులు 4,79,626, మహిళా ఓటర్ లు 5,08550, ట్రాన్స్ జెండర్లు 62 మంది, ఎన్నారై ఓటర్లు 54 మంది మరియు సర్వీస్ ఓటర్లు 748 మంది ఉన్నారని తెలిపారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్లు మొత్తం 1105 పోలింగ్ కేంద్రాలకు గాను ఇప్పటివరకు 1385 బ్యాలెట్ యూనిట్లను,1385 కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాడ్లు1551 కేటాయించడం జరిగిందని, ఇంకను 1931 యూనిట్ల కొరకు ఎన్నికల సంఘం కు అభ్యర్థులను పంపించినట్లు తెలిపారు. ఈవీఎం యూనిట్లు కేటాయించిన వెంటనే ర్యాన్డమైజేషన్ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో మే 4 నుండి 6 వ తేదీ వరకు హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని, జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన వారు 362 మంది, దివ్యాంగ ఓటర్లు 388 మంది మరియు ఏవిఈఎస్ ఓటర్లు115 మంది ఉన్నారని , దీనికిగాను 50 రూట్లల్లో 41 బృందాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 25-04-2024 వరకు అసంబ్లీ ఎన్నికల తర్వాత మొత్తం 78,890 ఎపిక్ కార్డ్స్ కొరకు దరఖాస్తులు అందాయని, దానిలో 77,001 పంపిణీ చేశామని ఇంకా 1,889 ఎపిక్ కార్డులు రావలసి ఉన్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మోడల్ పోలింగ్ కేంద్రాలను మహిళ, దివ్యాంగుల మరియు యువత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఇంకేందిరాల వద్ద 100శాతం సీసీ కెమెరాలు మరియు వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికల సరళని పరిశీలన చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను మొత్తం 169 ప్రదేశాలలో 207 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ మరియు పటిష్టమైన బందోబస్తు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని , మే 12వ తేదీ న అన్ని పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేస్తామని వివరించారు. జిల్లాలో ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని , మే 4వ తేదీ నుండి 6 తేదీ వరకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ 1163 గాను ఏపిఓ లు 1163, ఓపిఓలు 2326, మైక్రో అబ్జర్వర్ లు 240 మంది, పోలీస్ సిబ్బంది 2250 మంది మరియు అదనపు సిబ్బంది 1037 మంది ఎన్నికల విధులకు కేటాయించడం జరిగిందని , అధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద షామియానా, త్రాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ ర్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం కొరకు పత్రికా ప్రకటన, పాంప్లెంట్లు, బ్యానర్లు తదితర అనుమతుల కొరకు ఎంసిఎంసి కమిటీ ద్వారా ముందస్తు అనుమతులు పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ పత్రికా సమావేశంలో డి వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా, కొణిజర్ల లో కాంగ్రెస్ రోడ్ షో కోలాహలం..

**- విశేషంగా తరలొచ్చిన సమీప గ్రామాల పార్టీ శ్రేణులు..**

**- పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, రెవెన్యూ మంత్రి పొంగులేటి**





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్) వైరా/కొణిజర్ల:** కాంగ్రెస్ ప్రచార పర్వంతో కొణిజర్ల, వైరా మండల కేంద్రాల్లో మంగళవారం రాత్రి సందడి నెలకొంది. కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ విజయాన్ని కాంక్షిస్తూ..వందలాది మందితో కొణిజర్ల నుంచి ప్రదర్శన ఆరంభమైంది. కొణిజర్ల, వైరాల్లోని ప్రధాన సెంటర్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రసంగించారు. మతతత్వ బీజేపీని నమ్మొద్దని, మాయమాటలతో పబ్బం గడిపే బీ ఆర్ ఎస్ లకు ప్రజలు గుణపాఠం నేర్పాలని కోరారు. బీఆర్ఎస్ పూర్తిగా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతుల కష్టాలు పట్టించుకోకుండా.. విపక్ష%శీ%లో కూర్చున్నాక..కేసీఆర్ కు అన్నదాతలు గుర్తుకు వస్తున్నారు అని చెప్పారు. రఘురాం రెడ్డి అందరికీ..లబ్ధి కలిగేలా చూసుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఆయనకు భారీ విజయాన్ని అందించాలని కోరారు. కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వమే ఏర్పడుతుందని, మతతత్వ బీజేపీకి ఓటమి తప్పదని అన్నారు. ఇప్పటికే సర్వేలన్నీ..కాంగ్రెస్ వైపే ఉన్నాయని స్పష్టం చేశారు.

**అంబులెన్సులకు దారి చూపించిన మంత్రులు:** కొణిజర్ల రోడ్ షోలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు ప్రసంగిస్తున్న సమయాల్లో..రెండు అంబులెన్స్ లు ట్రాఫిక్ లో చిక్కుకున్న దృశ్యాలను వారు గమనించారు. వెంటనే.. మైకులో వాటికి దారి ఇవ్వాల్సిందిగా ప్రకటించి శ్రేణులను దగ్గరించి మరీ పంపించి వేశారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీ నారాయణ, పోట్ల నాగేశ్వర రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని స్వర్ణ కుమారి, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్సూర్ తండ గ్రామంలో టీబీ నిర్ధారణ పరీక్షలు..

**- 2025 నాటికి గ్రామాలను టిబి రహిత గ్రామాలుగా మార్చుదాం..**



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని మాల్సూరు తండ గ్రామ పంచాయతీలో మంగళవారం జిల్లా టీబీ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు, డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో మల్సూరు తండా గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి క్యాంపుకు విచ్చేసిన వృద్ధులు డయాబెటిక్, బిపి ,పరీక్షలు నిర్వహించి మాల్సోర్ తండా గ్రామ ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ పెద్ద పుల్లయ్య, టిబి చికిత్స సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ లి 2025 కల్లా టీబీ రహిత తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీని టిబి ఫ్రీ పంచాయతీగా మార్చాలని ప్రతి గ్రామపంచాయతీలో టీబీ లక్షణాలున్న వారి నుండి కల్లె నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు ప్రతి ఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి టీబీ వ్యాధి లక్షణాలున్న వారు ప్రతి ఒక్కరు కల్లెపరీక్షలు చేయించుకోవాలి అని తెలియజేశారు . టిబి వ్యాధి లక్షణాలు.. రెండు వారాలపై పడి దగ్గు, జ్వరం రావడం, రాత్రి సమయంలో చెమటలు పట్టడం,ఆకలి లేకపోవడం,బరువు తగ్గడం,ఈ లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నివారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి తెలియజేశారు. ఈ టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ ఆర్ సంజీవ్ కుమార్ , ఆశా కార్యకర్త సరోజినీ, పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో చిగురుమామిడి ప్రభంజనం

**- మండల టాపర్ గా దాసరి సిరి వైష్ణవ్య**
**- చిగురుమామిడి లో 94.2% ఉత్తీర్ణత..**
**- మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాసరెడ్డి**
**- 10జిపిఏ సాధించిన సిరివైష్ణవ్యను ఫోన్ లో అభినందినలు తెలిపిన రాష్ట్ర రవాణా బిసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు: పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్/చిగురుమామిడి/ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలం ప్రభంజనం సృష్టించింది.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మొత్తం 277 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 261 మంది విద్యార్థులు పాసయ్యారని, 16 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొత్తంగా 94.2% ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. వీరిలో మోడల్ స్కూల్ కు చెందిన దాసరి సిరి వైష్ణవ్య 10 జీపీఏ సాధించినట్లు చెప్పారు. అలాగే ఆరుగురు విద్యార్థులు 9.8 జిపిఏ పొందినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, మండల విద్యాధికారి అభినందించారు. డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత కూతురు సిరి వైష్ణవ్య. కూతురు10జిపిఏ సాధించి మండల టాపర్ గా నిలవడం పట్ల దాసరి ప్రవీణ్ నేత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తాను చదువుకున్న పాఠశాలకు పేరు తీసుకురావడం గర్వంగా ఉందని తమ కూతురిని ప్రోత్సాహించిన మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు దాసరి ప్రవీణ్ నేత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదోతరగతి ఫలితాల్లో 8వ స్థానంలో పెద్దపల్లి




**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు పదో తరగతి ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా 96.32 శాతంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 7,716మంది విద్యార్థుల పరీక్షలు రాయగా.. 7,432 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వారిలో బాలురు 3,688, బాలికలు 3,744 ఉన్నారు.

## కంచనపల్లిలో పోలీస్ కవాతు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 30 :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్ణయంగా ఓటు వేయడానికి ముందుకు రావాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేశారని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు, ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు సిఆర్పిఎఫ్ జవాన్ల తో ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేశారు కంచనపల్లి గాంధీ విగ్రహం నుండి కంచనపల్లి గ్రామ చివరి వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం సిఐ మాట్లాడుతూప్రజల్లో ఆత్మవిశ్వాసం మనోధర్యం నింపేందుకు ఫ్లగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు, ఎన్నికల నేపథ్యంలో ప్రతి గ్రామంలో పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి, లింగాల గణపురం,చిల్పూరు ఎస్సైలు డి, నరేష్, సిహెచ్ రాజు, ఎం రాజేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ ప్రత్యేక బలగాలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే..

**- నామా..కేంద్ర మంత్రి ఎలా అవుతాడో చెప్పాలి ..?**
**- మధిర కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి, పొంగులేటి**





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్) మధిర:** బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం లాంటిదని..రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి విమర్శించారు. మంగళవారం మధిర మండలం దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ సమావేశం లో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రామ సహాయం రఘురా%శీ%రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఖమ్మం పర్యటలో కేసీఆర్ మాట్లాడుతూ.. ఖమ్మం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి నామా గెలిస్తే కేంద్రంలో మంత్రి అవుతాడని ప్రకటిం చారని, నామానీ ఎలా మంత్రిని చేస్తారో కేసీఆర్ వివ రించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మద్దినేనీ స్వర్ణ కుమారీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కోటా రాంబాబు, ఎంపీపీ మెండెం లలిత తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)** ఖమ్మం : ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గన్నవరం - నెమలి - దాచేపూరం టి జంక్షన్ వద్ద గల అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ లను మంగళవారం పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, కేంద్ర బలగాలకు పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు.పోలీస్ వాహానా లతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహానా లను సైతం తనిఖీ చేయాలన్నారు.తనిఖీలో అక్రమ మద్యం,నగదు, మాదకద్రవ్యాలు వంటి అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు.అయితే తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎవరైనా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు కలిగి ఉండాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే నగదు జప్తు చేస్తారని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచా తప్పకుండా అమలయ్యేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొవాలని అన్నారు. లోకసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా నగదు, మద్యం, విలువైన వస్తువులు, డ్రగ్స్ లాంటి అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, రవాణా, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ తదితర శాఖలతో అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల వెంట ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి రౌండ్ ది క్లాక్ పటిష్టంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల పక్రియ ముగిసేంతవరకు చెక్ పోస్టులలో నిరంతరం 24 గంటల పాటు తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

# మధ్యాహ్న భోజనం వంట కార్మికలకు రూ.10 వేలు వేతనం పెంపు హామీ ని అమలు చెయ్యాలి

**- కార్మికులు రోజుకి 100 రూపాయల జీతం తో కాలం వెళ్ళబుచ్చు తున్నారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు : నరాటి ప్రసాద్**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఏప్రిల్.30/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాటశాలలో పని చేస్తున్న మద్యాహ్న భోజనం వంట కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెలకు 10 వేలు వేతనం అందిస్తామని ఎన్నికల హామీ ను తక్షణమే అమలు చెయ్యాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొత్తగూడెం ఏఐటీయూసీ కార్యాలయంలో దాసుల పుష్పవతి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశములో ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ చాలి చాలని వేతనంతో ఏళ్ల తరబడి పని చేస్తున్నారని, నేటికి కేవలం రోజుకి 100 రూపాయలతో కాలం వెళ్ళబుచ్చుతున్నారని తక్షణం ప్రభుత్వం 10 వేలు వేతనం, 10 లక్షల ఇన్స్యూరెన్స్ , గ్రాడ్యుటి, పెన్షన్, హెల్త్ కార్డు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ లక్ష్మి, ప్రభావతి, లక్ష్మిస్ సుశీల, మంగ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి

**- పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ముద్రిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ ను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను పరిశీలించారు. ఈ సందర్భంగా లిపెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హెూం ఓటింగ్ వినియోగించుకుంటున్న ఓటర్లు, ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్న అత్యవసర సేవల సిబ్బంది కోసం అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించి వెంటనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగు తుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియ ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం



నిబంధనలు పాటిస్తూ అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పత్రంలో అభ్యర్థుల క్రమ సంఖ్య నిర్ణయించామని అన్నారు. ఈ పర్యటనలో రిటర్నింగ్ అధికారి వెంట తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**- ఎన్నికల సాధన పరిశీలికలు డా. సంజయ్ జి.కోల్టే , కలెక్టర్ గౌతమ్**

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్) :** అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీ ఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో పీవో, ఏపీవో, ఓపివోలకు విధులపై చేపట్టిన శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీవో, ఏపీవో, ఓపివోలు ఒక టీమ్ ల పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని వారు అన్నారు. ఎన్నికల సంఘం చే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పవర్ పాయిట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, భాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు, దీనితో, ఆయా సిబ్బంది, వారికి కేటాయించిన పోలింగ్





కేంద్రాల్లో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటుహక్కు ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీచేయనున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు ఎల్. రాజేందర్, మధు, మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ నోడల్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘురామిరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

**- కొత్తగూడెం నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీని అందిస్తాం**

**- కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలి కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.30/ అక్షరం న్యూస్:** ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురామి రెడ్డి గెలుపును మతతత్వ శక్తులకు, దానికి పరోక్షంగా సహకరించే ఏ శక్తి అడ్డుకోలేదని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని తాటిపల్లి రెసిడెన్సీ జరిగిన సమావేశంలో కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజల కష్టాలు తెలిసిన కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, వారి నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. బిజెపికి గాని, బిఆర్ఎస్ కు గాని రాష్ట్రంలో ప్రజా బలం లేదని, అంగబలం, అర్ధబలంతో, సెంటిమెంటుతో సీట్లు సాదించేందుకు పాట్లుపడుతోందని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి రఘురామి రెడ్డికి లక్ష మెజారిటీ అందించే లక్ష్యంతో కాంగ్రెస్, కమ్యూనిస్టు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.



సాబీర్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, కొత్వాల శ్రీను, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, నాగ సీతారాములు, ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణ, జెవిఎస్ చౌదరి, సిపిఐ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఎస్పీ కార్యాలయంలో ఘన సత్కారం

**- పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంభ సభ్యులతో సంతోషకరంగా గడపాలి : ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.30/ అక్షరం న్యూస్:** పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా గడపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకాంక్షించారు.

మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులను ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్సై బి.శ్రీనివాసరావు, ఏఎస్సైలు పి.వసంతరావు, బి.నరసింహ రావు , వై.వి.వి.సత్యనారాయణ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించి అధికారుల మన్ననలు పొంది , ఈ రోజు పదవీ విరమణ పొందుతున్న అధికారులు నలుగురికి కృతజ్ఞతలు తెలియజేసారు. వారి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన తర్వాత ప్రభుత్వం నుండి వారికి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చూడాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఏసోబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పిలిస్తే పలుకుతా : ఎంపీ అభ్యర్ధి నామ

**- కాంగ్రెస్ వల్ల ఆటో కార్మికుల బతుకులు దిగజారాయి.. ఆటో కార్మికులు**

**- ఖమ్మం బస్టాండ్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం**




**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆటోవాలాగా మారారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఖమ్మం పాత బస్టాండ్ కు పోయి ప్రయాణీకులను, ఆటోవాలా లను కలిసి, ఓట్లు అభ్యర్ధిం చారు. పిలిస్తే పలుకు తాను ..మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అండగా ఉండి అదుకుంటాను..మీ వాడిని మీలో ఒకడిని... ఆశీర్వదించండటూ నామ గారు వారితో మమేకమయ్యా రు. మీ అందరి ఆశీర్వాదంతో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి పార్లమెంట్ కు వెళ్లి కేంద్రంతో కొట్లాడి ఎంతో అభివృద్ధి చేశాను.. మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.ఈ సందర్భంగా అక్కడే చిన్న చిన్న వ్యాపారాలు చేసు కుంటున్న రోజువారీ కార్మికులను కూడా కలిసి ఓట్లు అభ్యర్ధించారు

**ఆటోవాలాగా నామ..**

ఈ సందర్భంగా నామ స్వయంగా ఆటో నడిపి వారితో ఏకమయ్యారు. ఆటో డ్రైవర్లు ఆత్మీయంగా పలకరించి, నామకు మద్దతు తెలిపారు. అనంతరం నామ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల నేడు ఆటో డ్రైవర్లు పనులు లేక పూట గడవక నానా అవస్థపడుతున్నారని ఆటో డ్రైవర్లు నామ తో గోస పడ్డారు. ఈ సందర్భంగా డ్రైవర్లు తమ సమస్యలను నామ కి వివరించి, ఆవేదన వ్యక్తంచేశారు.కుటుంబాలు గడవక కొంతమంది ఆత్మహత్య లకు పాల్పడడం తనను ఎంతగానో కలచివేసిందని నామ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందని అన్నారు. తనను మంచి మెజార్టీతో గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నామ కోరారు. ఈ కార్యక్రమంలో దేరంగుల బ్రహ్మ%శీ% , గోడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ రామారావు, నామ భవ్య తేజ, సాయిరాం, నల్లమోతు కోటేశ్వరరావు, ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు సందీప్, సుబ్బారావు, వెంకటేష్, పుల్లారావు తదితరులతో పాటు తాళ్లూరి హరీష్, చీకటి రాంబాబు, సరిపూడి గోపీ సందేశ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.